రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం : కె. రామాచారి

గానం :

# 61. కరుణాకర ! గగనాంబర !

ప॥ కరుణాకర ! గగనాంబర !

పాహి ! పాహి ! శంకర !

గౌరీవర ! గంగాధర !

వందనం శుభంకర !! ॥కరుణా॥

చ॥1 వేద గర్భమున విశ్వనాథవై

ఓంకారములో జీవగాథవై

ప్రకాశించిన - ప్రబోధించిన

ఫాలనయన సుందర !

కాలగరళ కందర !! ॥కరుణా॥

చ॥2 నీ ఆలయమున నందిని నేనై

నీ పద యుగళిని దీపము నేనై

నిన్నే చూచితి - నిన్నే చూపితి

ఏల రార హర హరా !

బాలచంద్ర శేఖరా !! ॥కరుణా॥